## జుట్టుపట్టి లాక్కెళ్లిన పోలీసులను సస్పెండ్ చేయాలి

మాట్లాడుతున్నబీఆ ర్ఎస్‌నా యకుడుకట్టా శ్రీనువాసులు

కొల్లాపూర్, జనవరి 28: హైదరాబాద్‌లో వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ స్థలాన్ని హైకోర్టుకు కేటాయించడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేపట్టిన యూనివర్సిటీ విద్యార్థి సంఘ మహిళా నాయకురాలు ఝాన్సీరాణిని ఉరికించి జుట్టు పట్టుకుని పోలీసులు లాక్కెళ్లడం హేయమైన చర్య అని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కట్టాశ్రీనువాసులు తీవ్రంగా ఖండించారు. తోటి మహిళ అని చూడకుండా జుట్టుపట్టి లాక్కెళ్లిన ఆ ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు నాంచారిగౌడ్, ప్రభాకర్‌గౌడ్, శంకర్‌తో కలిసి ఆయన ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్ బిడ్డ అయిన జాన్సీరాణి పై పోలీసుల పైశాచిక చర్యల పట్ల తెలంగాణ సమాజం సిగ్గుపడుతున్నదన్నారు. జాన్సీరాణికి రాజకీయ పార్టీలకతీతంగా ముదిరాజ్ సమాజం అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అనుచితంగా వ్యవహరించిన పోలీసులపై చట్టపరంగా ప్రభుత్వంచ ర్యలుతీసుకోకపోతే దశల వారీగా ఆందోళన చేపడతామన్నారు.

## మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

మాట్లాడుతున్నబీఆ ర్ఎస్వీజి ల్లా నాయకుడుశేఖర్

కొల్లాపూర్, జనవరి 28: పెరిగిన ధరలకనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే పెంచాలని బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు బి.శేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులు ఫయాజ్, ఫైజ్‌తో కలిసి ఆదివారం పట్టణంలో బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొన్నాళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మొటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు దుప్పట్లు, యూనిఫామ్స్, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలకు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిర్మించాలని శేఖర్ పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి గ్యారెంటీ చేసి ప్రభుత్వ రంగసంస్థల్లో ఉపాధి కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలనిప్ర భుత్వాన్ని కోరారు.

## మెటీరియల్ పంపిణీ

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 28: జిల్లాకేంద్రంలోని తెనుగోళ్ల విద్యావంతుల వేదిక అధ్యక్షుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఉచిత గురుకుల మెటీరియల్ పంపిణీ, కోచింగ్‌ను ఆదివారం ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు ఈ కోచింగ్‌లో పాల్గొన్నారు. మధ్య తరగతి, పేద వారికి చ దువులు పెనుభారమవుతున్న సమయం లో గురుకుల విద్య ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఇ చ్చే సామగ్రితో పాటు కోచింగ్‌ను ఉపయోగించుకొని సీటు సంపాదించాలన్నా రు. కార్యక్రమంలో ఆంజనేయులు,రా ము లు, రాజు, సెక్రెటరీ బాలరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఖాదర్ బాషా ఉర్సే షరీఫ్ గంధోత్సవం

కొల్లాపూర్‌లో గంధోత్సవం ఊరేగింపులో మైనార్టీలు

కొల్లాపూర్, జనవరి 28: పట్టణం శివారులో వెలిసిన హజ్రత్ సయ్యద్ షా ఖాదర్ బాషా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు మొదటి రోజు ఆదివారం రాత్రి ఘనంగా ఉత్సాహ వాతావరణంలో ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బ స్టాండ్‌లో ఉన్న జామేమజీద్ నుంచి ప్రత్యేకంగా అల ంకరించిన లారీలో గంధోత్సవం పట్టణంలోని ప్రధాన రహదారిలో ఊరేగింపుగా మైనార్టీలు నిర్వహించారు. కంజీర మోతలతో మతపెద్దలు భక్తి కీర్తనలతో ఆలపిస్తూ పట్టణానికి కిలోమీటరు దూరంలో ఉన్న ఖాదర్‌బాషా దర్గా ప్రాంగ ణానికి చేరాయి. అనంతరం గంధం సమర్పించారు. ఈనెల 30వతేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయి.

## స్త్రీనిధిలో రిటైర్డ్ ఉద్యోగులను తొలగించాలి

నాగర్‌కర్నూల్, జనవరి 28: స్త్రీనిధి సంస్థలో ఏండ్లుగా ఉన్న రిటైర్డ్ ఉద్యోగులను తొలగించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్త్రీనిధి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగపూర్ రాములు, రాజ్యసభ సభ్యుడు, జాతీ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో వినతిపత్రం అంజేశారు.

**PUBLIC NOTICE**

My client Maneye Yuva Kumar Reddy S/o Prabhakar Reddy, aged: 35 years, Occu: Farmer cum Business Man, R/o. H.No. 28, Sharada Nagar, Vanathalipuram, Road No.7, Hayath Nagar Mandal, Ranga Reddy, Telangana State have lost his Land in Sy.No. 118/A/2 consisting an extent of Ac. 8-37 Gts, Situated at Sirsanagandla village Shivar Charakonda Mandal, Nagarkurnool Dist, Telangana State Original Link Document vide Registered Document No. 950/2009 Dt 22-01-2009 on 20-01-2024 while he was attending his Bank work at Charakonda village & Mandal, Nagarkurnool Dist, Telangana State, if any body have seen, found or traced out the same may be informed below numbers and he will be suitably rewarded.

J. SHANKARAIAH, B.Com, L.L.B,
Advocate / Notary
Kalwakurthy Town & Mandal
Nagarkurnool Dist. TS
Cell No. 9394825107, 9110311077

# అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- శాయిన్‌పల్లిలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం
- పాలెం వెంకన్న ఆలయంలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పూజలు

బిజినేపల్లి, జనవరి 28: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శాయిన్‌పల్లిలో రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని వట్టెంలోగల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నదని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఆలయ అభివృద్ధికి సహా య సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి, సర్పంచ్ అవంతి, శంకర్, వెంకటస్వామి, అమృత్‌రెడ్డి, తిరుపతయ్య ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, ఈశ్వరయ్య, రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, హకీం మురళి, సురేందర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బుచ్చయ్య, సత్యం, ఉన్నారు.

### బస్తీ దవాఖాన ప్రారంభం

నాగర్‌కర్నూల్, జనవరి 28: బస్తీ దవాఖానలతో ప్రజలకు వైద్యం మరింత చేరువవుతున్నదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించారు. పల్లెల్లో మెరుగైన వైద్య సేవలను అందించేందుకే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, కౌన్సిలర్ జక్కా రాజ్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మణెమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

బిజినేపల్లి గ్రామ పంచాయతీభ వనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

జూపల్లిలో జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

## గ్రామాలాభివృద్ధికి నిరంతరం కృషి

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి
- జీపీల భవనాలకు భూమి పూజ

చారకొండ, జనవరి 28 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని జూపల్లి, చంద్రాయన్‌పల్లి, గోకారం, శేరిఅప్పిరెడ్డిపల్లిలో కొత్త పంచాయతీ నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ప్రతిఎకరాకు సాగునీరందించే విధం గా చర్యలు తీసుకుంటానన్నా రు. ఇచ్చిన హామీల మేరకు ఆరుగ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో భక్తుల సందడి

- వేలాదిగా తరలి వచ్చిన భక్తులు
- కిక్కిరిసిన కంపార్టుమెంట్లు
- శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రం

శ్రీశైలం జనవరి 28: శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. వరుస సెలవులు రావడంతో ఒక్కసారిగా వచ్చిన యాత్రికులతో శ్రీశైల మహాక్షేత్రంలో శివనామస్మరణ మార్మోగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి, మొ క్కులు చెల్లించారు. స్వామిఅమ్మవార్ల దర్శనాల కోసం వేచి ఉండే కంపార్టుమెంట్లు, క్యూలైన్లలో భక్తులు కిక్కిరిసిపోయారు. ఉచిత దర్శనానికి 4 గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుండగా, వేలాది మంది ఉభయ దేవాలయాల్లో దర్శనాలు చేసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు మంచినీరు అల్పాహారాన్ని అందిస్తున్నట్లు పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. దర్శనానంతరం బయటకు వచ్చే భక్తులకు అమ్మవారి ఆలయం వెనుక భాగంలో కూడా ప్రసాద వితరణ చేస్తున్నారు.

### నిత్యాన్నదానానికి రూ.25లక్షల విరాళం

శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సికింద్రాబాద్‌కు చెందిన గల్లా గుండయ్య రాణి కన్‌స్ట్రక్షన్ వారు రూ.25లక్షల చెక్కును విరాళంగా, ఆదివారం ఆలయ ఈవో పెద్దిరాజుకు అందించారు. ఈ సందర్భంగా దాతలకు శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి, అమ్మవార్ల దర్శనాన్ని కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపిక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ హెచ్‌జీ వెంకటేశ్, పీఆర్‌వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంపార్టుమెంట్లలో వేచి ఉన్న భక్తులు

## ఆయిల్‌పాం సాగుపై అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బిజినేపల్లి, జనవరి 28: మండలంలోని మంగనూర్ గ్రామంలో కేజీబీఎస్‌సీ విద్యార్థులు ఆయిల్‌పాం సాగుపై ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. నీటి పరివాహక ప్రాంతాల్లో ఈ పంటలను సాగుకు సంబంధించి సాగు చేయడం వల్ల అధిక ఆదాయం వస్తుందని, లాభదాయకంగా ఉంటుందన్నారు. అనువైన వాతావరణం, నేలల గురించి రైతులకు వివరించారు. ఆయిల్‌పాం నాటే సమయం, మొక్కల సంఖ్య, అంతర్ పంటలు, ఎరువుల మోతాదు, దిగుబడి గురించి వివరించారు. రూ.20కి ఒక మొక్కను సరఫరా చేయడంతోపాటు సాగుకోసం ఇన్‌పుట్, డ్రిప్ సబ్సిడీని రైతులకు అందజేస్తుందన్నారు. దీనిపై దిగుబడి నాలుగో సంవత్సరం నుంచి ప్రారంభమవుతుందని, ఈ గెలలను మధ్యవర్తులు లేకుండా నేరుగా కొనగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నివేదిత, నిహారిక, వైష్ణవి, ప్రణయ, రైతులు ఉన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకనే సస్పెన్షన్

- పెద్దాపూర్ సర్పంచ్ శిరీషారవీందర్‌రావు

మాట్లాడుతున్న సర్పంచ్ శిరీషా

ఉప్పునుంతల, జనవరి 28: బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌ననే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు తనను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని మండల పరిధిలోని పెద్దాపూర్ సర్పంచ్ శిరీరవీందర్‌రావు ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్ నాయకులు తప్పుడు విధానాలతో తనను అప్రతిష్టపాలు చేస్తున్నారని విమర్శించారు. ఆదివారం వారు మాట్లాడుతూ డీపీవో గారు ఏదైతే ఏడు పాయింట్లపై తమను వివరణ అడిగారో, వాటికి పూర్తిగా రికార్డులను సమర్పించామని తెలిపారు. కేవలం అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతోనే సస్పెన్షన్ చర్యలకు పూనుకున్నారని అన్నారు.

## ప్రారంభానికి సిద్ధం

తాడూరు, జనవరి 28: మండల పరిధిలోని సిర్సవాడలో ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 31న మాజీ ఎమ్మెల్యే, ఎంజేఆర్ ట్రస్ట్ చైర్మన్ మర్రి జనార్దన్‌రెడ్డి పాఠశాలను ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుల యార రమేశ్ ప్రకటనలో తెలిపారు.

ప్రారంభానికిసిద్ధంగా ఉన్న పాఠశాల భవనం

### గ్యారెంటీలను అమలు చేయాలి

వంగూరు, జనవరి 28 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. రైతుబంధు ఇవ్వకపోవడంతో యాసంగిలో రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని, మీరిస్తామన్న రైతుభరోసా రూ.15 వేలు ఇవ్వకపోయిన పర్వాలేదు కానీ కేసీఆర్ ప్రభుత్వం నిల్వచేసిన రైతుబంధును వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా 100 రోజుల్లో అమలు చేస్తామన్నా ఆరు గ్యారెంటీలను అమ లు చేసి మాట నిలుపుకోవాలన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

కొల్లాపూర్, జనవరి 28: మండల పరిధిలోని నార్లాపూర్ పోచమ్మగుడి ముందు ముక్కిడిగుండం వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ వారం రోజులుగా లీకవుతోంది. తాగునీరంతా రోడ్డుపై పారుతోంది. పక్కన గుంతల్లో నీళ్లు నిల్వ ఉండటంతో గేదెలు, పందులు అందులో స్వైరవిహారం చేస్తున్నాయని నార్లాపూర్ సర్పంచ్ చిట్టెమ్మవెంకటయ్య ఆం దోళన వ్యక్తం చేశారు. లీకేజీకి వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

పైపుల నుంచి లీకేజీ అవుతున్న నీళ్లు

# రోడ్డు కోసం ఎన్నాళ్లో ఎదురుచూపులు..?

- తర్నికల్ నుంచి ఎలికట్ట వరకు
- ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా.. స్పందించడం లేదు..

తర్నికల్– వెంకటాపూర్ గ్రామాల మధ్య ఉన్న 33 ఫీట్ల నక్షా మట్టిరోడ్డు

కల్వకుర్తి, జనవరి 28 : మండలంలోని తర్నికల్ నుంచి వెంకటాపూర్ మీదుగా ఎలికట్ట వరకు ఉన్న మట్టిరోడ్డును బీటీరోడ్డుగా మార్చాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. రోడ్డు కోసం ప్రజాప్రతినిధులకు విన్నపాలు చేస్తూనే ఉన్నారు. ఇస్తున్న వినతిపత్రాలు కాగితాలపైన రాతలుగానే మిగిలాయి తప్పా.. ఆచరణలకు నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తర్నికల్ నుంచి ఎలికట్ట వరకు 6 కి.మీ.

తర్నికల్ గ్రామం నుంచి వెంకటాపూర్ మీదుగా ఎలికట్ట గ్రామానికి ఆరుకిలోమీటర్ల దూరం ఉన్నది. పూర్వకాలం నుంచి గ్రామాలను కలుపుతూ వ్యవసాయ పొలాల మధ్య నుంచి 33 ఫీట్ల నక్షబాట ఉంది. తర్నికల్ గ్రామం నుంచి తర్నికల్ తండా వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేశారు. మరో 5 కిలోమీటర్లు బీటీ రోడ్డు వేస్తే వెంకటాపూర్, ఎలికట్ట గ్రామాల కళ తీరుతుంది. బీటీ రోడ్డు కోసం రెండు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్నారు.

### రోడ్డునిర్మాణం పూర్తయితే..

ప్రస్తుతం మట్టిరోడ్డు బీటీరోడ్డుగా మారితే.. నాగర్‌కర్నూల్ నుంచి వచ్చే ప్రయాణికులు మిడ్జిల్, తలకొండపల్లి, షాద్‌నగర్‌కు వెళ్లడానికి గణనీయమైన దూరం తగ్గుతుంది. నాగర్‌కర్నూల్ నుంచి వచ్చే వారు మిడ్జిల్, తలకొండపల్లి, షాద్‌నగర్‌లకు వెళ్లాలంటే కచ్చితంగా కల్వకుర్తికి రావాల్సి ఉంటుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుంది. రవాణ సౌకర్యం మెరుగైతే సహజంగానే ఈ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాంతం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని వెంకటాపూర్, ఎలికట్ట గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## చైతన్య యువక మండలి అధ్యక్షుడిగా రమేశ్

కల్వకుర్తి రూరల్, జనవరి 28 : మండలంలోని మార్చాల గ్రామంలో చైతన్య యువక మండలి అధ్యక్షుడిగా రమేశ్‌ను కమిటీ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా సాయి ప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాకేశ్‌ను ఎన్నుకున్నారు. తమ సంఘం ద్వారా గ్రామంలో సేవా అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నూతనంగా ఎన్నికైన సభ్యులు పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంటైనర్

ఇటిక్యాల, జనవరి 28 : 44వ, జాతీయ రహదారి మానవపాడు మండలం నారాయణపురం స్టేజీ వద్ద ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సును కంటైనర్ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా.. ఐదుగురికి స్వల్ప గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. కోదండాపురం ఎస్సై విష్ణుదేవ్ కథనం ప్రకారం.. బనగానపల్లె డిపోకు చెందిన సూపర్‌లగ్జరీ బస్సు హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్నది. అయితే కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ అతివేగంతో అదుపుతప్పి ఇవతలివైపు ప్రయాణించే ఆర్టీసీ బస్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో సంజీవ్‌శర్మ, రామకృష్ణకు తీవ్ర గాయాలు కాగా.. ఆర్టీసీ డ్రైవర్ చెన్నయ్య, దివ్య, సాయిదివ్య,లావణ్య, మద్దిలేటినాయక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను కర్నూల్ దవాఖానకు తరలించారు. ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి చాలాసేపటి వరకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, హైవే సిబ్బంది ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

## ఆర్టీసీ బస్సు ఢీ : ఇద్దరి దుర్మరణం

తిమ్మాజిపేట, జనవరి 28 : మండల పరిధిలోని మరికల్ గ్రామం వద్ద ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. జడ్చర్ల మండలం చర్లపల్లికి చెందిన హర్షవర్ధన్ గౌడ్(20) చంద్రశేఖర్, అలియాస్ చందు గౌడ్(23) ఒక వ్యక్తిని మరికల్‌లో దింపడానికి మోటార్‌సైకిల్‌పై వచ్చారు. తిరిగి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు వారిని జడ్చర్లలోని ఓప్రైవేట్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. అయితే ప్రమాదం ఎలా జరిగిందన్నది ఎవ్వరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న తిమ్మాజిపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.

## మహిళ ను బెదిరించి పుస్తెలతాడు చోరీ

కోడేరు, జనవరి 28: వ్యవసాయ పొలం నుంచి ఇంటికి వస్తున్న ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో బెదిరించి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లిన ఘటన మండల పరిధిలోని తీగలపల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్నది. కోడేరు ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. మండల పరిధిలోని తీగలపల్లికి చెందిన వివాహిత కన్నారెడ్డి పుష్పావతి పొలం పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్నది. గ్రామ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని ఓ కల్వర్టు వద్ద తీగలపల్లి వైపు నుంచి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఎదురుగా వచ్చి పుష్పావతిని కత్తితో బెదిరించారు. మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడు తీసుకెళ్లారు. వ చ్చిన ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ ధరించి ఉండటంతో గుర్తుపట్టలేకపోయినట్లు బాధితురాలు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## రాష్ట్రస్థాయి కవితల పోటీల్లో తృతీయ బహుమతి

అవార్డునుఅం దుకుంటున్నఅరుణ్

నాగర్‌కర్నూల్, జనవరి 28: కరీంనగర్ ఉదయం సాహితీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ తృతీయ బహుమతి అందుకున్నారు. కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. డాక్టర్ ఎడవెల్ల విజేందర్‌రెడ్డి, దాస్యం లక్ష్మయ్య, దాస్యం సేనాధిపతి, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రం రాజిరెడ్డి, మేజర్‌రేళ్ళ సంజీవ్ తదితరులు పాల్గొని అవార్డులను అందజేశారు. ఈసందర్భంగా అరుణ్ మాట్లాడుతూ 'నిశబ్దంగా మండడం నేర్చుకో' అనే శీర్షికతో రాసిన కవిత చంద్రయాన్–3 స్ఫూర్తితో రాశానని, ఎన్ని అపజయాలు ఎదురైనా ఓ ఉన్నత ఆశయం, సంకల్పం కోసం నిరాశ చెందకుండా విక్రమ్ ల్యాండర్‌లా పడ్డచోటే ప్రభంజనం సృష్టించి చరిత్రగా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి శిఖరంగా ఎదగాలన్నారు. ఈసందర్భంగా అరుణ్‌ను శ్రీనివాసులు, ఎల్లన్న తదితరులు అభినందించారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HOUSE FOR SALE**

★అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794